కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 23, వంకాయ 45, బెండకాయ 40, పచ్చిమిర్చి 40, బజ్జి మిర్చి 55, కాకరకాయ 32, బీరకాయ 45, క్యాబేజీ 20, బీన్స్ 75, క్యారెట్ 45, గోబిపువ్వు 25, దొండకాయ 40, చిక్కుడుకాయ 55, గోరుచిక్కుడు 45, బీట్‌రూట్ 35, క్యాంప్సికం 50, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 18, సోరకాయ 25, పొట్లకాయ 20, కంద 50, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 22, మామిడికాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడదుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 40, ఆ కాకరకాయ 90. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

హౌసింగ్‌బోర్డులో కబ్జాలపై దృష్టి పెట్టండి: సీపీఐ

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డులో కబ్జాలకు గురైన స్థలాలపై దృష్టిపెట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి శనివారం సీపీఐ కేపీహెచ్‌బీ శాఖ ఇన్‌చార్జి యు.శివప్రసాద్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. పేదలకు సొంత ఇంటి కోసం గతంలో రూ.500కు ఎకరం కొంటే నేడు దాన్ని మీరు గజం రూ.2లక్షల చొప్పున అమ్ముకుంటున్నారు. హౌసింగ్‌బోర్డు వీసీతో స్థానిక రాజకీయ నాయకులు కుమ్మక్కై నోటిఫికేషన్‌లో ఉన్న వాటిని తొలగించి, వాటాలు పంచుకుంటున్నారని ఆరోపించారు. ఆక్రమణలు, కబ్జాల్లో ఉన్న స్థలాలను హౌసింగ్‌బోర్డు స్వాధీనం చేసుకోవాలని మంత్రికి సూచించారు.

హరీశ్‌రావుని కలిసిన ఎమ్మెల్యే మాధవరం



మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావును కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శనివారం ఆయన నివాసంలో కలిశారు. విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగురువేయాలని దానికి తగ్గటుగా కార్యకర్తలను సిద్ధం చేయాలని, కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ మంత్రి సూచించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

- కూకట్‌పల్లి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి)

ఇళ్ల మధ్య వైన్‌షాపు కేటాయించవద్దు



వైన్ షాపు ముందు ఆందోళన చేస్తున్న నివాసితులు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): నివాస గృహ సముదాయాల మధ్యలో వైన్‌షాపు కేటాయించవద్దంటూ స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. ఈమేరకు కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని సాయిబాలాజీ వైన్స్ ముందు శనివారం నిరసన తెలిపారు. కొన్నేళ్లుగా ఇక్కడ వైన్స్ వద్దని చెబుతున్నా ఈ ఒక్కసారి అంటూ కాలంవెళ్లదీస్తూ నివాసితులను ఇబ్బందులకు గురిచేస్తుండడం సర్వసాధారణమైందని ఆవేదనవ్యక్తం చేశారు. త్వరలో లాటరీద్వారా వైన్స్ దక్కించుకున్న వారు ఇక్కడ ఏర్పాటు చేస్తామంటే ఊరుకోబోమని హెచ్చరించారు.

రాందేవ్‌రావు హాస్పిటల్‌లో ఉచితవైద్య శిబిరం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): నేషన్స్ బెనిఫిట్స్ సీఎస్ఆర్ కింద రాందేవ్‌రావు హాస్పిటల్‌తో కలిసి ఈనెల 11న మెనోపాజ్‌పై ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మహిళలకు ఉచిత రక్త, రేడియాలజీ పరీక్షలతో పాటు వైద్యుల సూచనలు, సలహాలు ఇస్తారని హాస్పిటల్ సీఈవో డా.యోబు తెలిపారు. మరిన్ని వివరాలకు 7207687070లో సంప్రదించాలని సూచించారు.

ముగిసిన దేవీనవరాత్రి ఉత్సవాలు



కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్‌లో నిమజ్జనం చేస్తున్న అమ్మవారి విగ్రహం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): దేవీనవరాత్రి ఉత్సవాలను కనులపండువగా నిర్వహించారు. కేపీహెచ్‌బీ, బాలాజీనగర్, ఆంజనేయనగర్, సేవాలాల్‌నగర్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలను పూజలు నిర్వహించి, ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. మూడురోజులుగా కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్(రంగధాముని చెరువు)లో సుమారు 200 విగ్రహాల వరకు నిమజ్జనం అయినట్లు అక్కడి సిబ్బంది తెలిపారు.



రాజీవ్‌గాంధీనగర్‌లో ఉన్న ఆంధ్రజ్యోతి ప్రింటింగ్ ప్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కనకదుర్గాదేవి అమ్మవారిని కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం రాంప్రసాద్, జీఎం విజయ్‌రావు, డీజీఎం చినబాబు, ఆర్ఎం అనిల్‌కుమార్, సీనియర్ మేనేజర్ రాజేష్, ప్రింటింగ్ ప్రెస్ సిబ్బంది మహేష్, రాజు, సింహాచలం, సిద్దార్థ, కిషోర్ పాల్గొన్నారు.

- బాలానగర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి)

పైపులైన్ మరమ్మతు పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్

హైదర్‌నగర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్ కాలనీ డివిజన్ గోవింద్ హోటల్ చౌరస్తా వద్ద అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైపులైను పగిలిపోయింది. పునరుద్ధరణ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పరిశీలించారు. సమస్య పునరావృతం కాకుండా పనులు జాగ్రత్తగా చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చాలా ఏళ్ల క్రితం వేసిన పైపులైను కావడం వల్లే పగిలిపోయిందని, సకాలంలో స్పందించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా మరమ్మతులు చేశామన్నారు. సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జలమండలి, జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు తవ్వి.. నిర్మించడం వదిలేసి!

అక్కడ పనులు ప్రారంభించి నాలుగు వారాలైంది.. అద్దెలు కట్టలేక ఇబ్బందులు పడుతున్న వ్యాపారులు



సీసీ కోసం తవ్విన రోడ్డులో చేరిన మురుగు నీరు



సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ శిరీష బాబురావు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): అక్కడ అధ్వానంగా తయారైన బీటీ రోడ్డు స్థానంలో కొత్త సీసీరోడ్డు వేస్తున్నారంటే అందరూ సంబరపడ్డారు. సెప్టెంబరు 8న కార్పొరేటర్ పగుడాల శిరీషబాబురావు పనులను ప్రారంభించారు. కానీ పాత రోడ్డును ఆగమేఘాల మీద తవ్వేసి, రోడ్డు మూసేసి వదిలేశారు. దీంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. టెంపుల్ బస్టాపు నుంచి బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వెళ్లే రోడ్డు మీదుగా రమ్య గ్రౌండ్, జేఎన్‌టీయూ టూ హైటెక్‌సిటీ వెళ్లే మార్గానికి ఇదే ప్రధానదారి. ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఈ మార్గాన్ని పనులు ప్రారంభించి నాలుగు వారాలైనా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఇటీవల కురిసిన వర్షాలకు నీరుచేరి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ఈ మార్గంలో ఉన్న చిన్న చిన్న వ్యాపారులు దుకాణాలు మూసేశారు. ఎప్పటిలోగా పనులు పూర్తవుతాయో చెప్పలేని పరిస్థితిలో ఉండటంతో అద్దెల కోసం యజమానులు ఒత్తిడి తెస్తున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు చేసిన తప్పిదం, అత్యుత్సాహానికి మేము వ్యాపారం చేయకుండా దుకాణాలు మూసేసినా అద్దెలు చెల్లించాల్సి వస్తుందని ఆ మార్గంలోని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారను అద్దెతోపాటు కరెంట్ బిల్లు చెల్లించక తప్పడం లేదు. కేపీహెచ్‌బీ, బాలాజీనగర్ డివిజన్ల సరిహద్దు కావడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. 200 మీటర్లు పొడవు కూడా ఉండదు. కానీ సీసీ వేయడంలో తాత్సారంపై జనం అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చాలా మంది అటూ ఇటూ కట్టలు పోయడంతో రోడ్డు వేశారని అనుకున్నారు. తీరా అక్కడికి వచ్చి చూస్తేగాని తవ్వేసి వదిలేశారని అర్థం అవుతోంది. ఎంతో ప్రాముఖ్యత ఉన్న మార్గంపై అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

> **వారంలో రోడ్డు వేస్తాం ..**
>
> మేము పనులు ప్రారంభించగానే దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. దానికి తోడు వర్షాలు కురవడంతో పనులు ఆపాము. స్థానికులు కూడా పండుగ సమయంలో రోడ్డు వేస్తే ఎలా అని అడిగారు. ఒక వారం రోజుల్లో సీసీ వేస్తాం. సాధ్యమైనంత త్వరగా రోడ్డును వినియోగంలోకి తెచ్చే ప్రయత్నం చేస్తాం.
>
> - వర్షిణి, ఏఈఈ, బాలాజీనగర్ డివిజన్

ఎన్ఎస్ఎల్ మాల్ ఎదుట రోడ్డు ఓపెన్ చేయించండి

కార్పొరేటర్ మందడికి ఐదోఫేజ్ అసోసియేషన్ విజ్ఞప్తి



కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న ఐదోఫేజ్ అసోసియేషన్ సభ్యులు



ఎన్ఎస్ఎల్ మాల్ ఎదుట బ్లాక్ చేసినచోట వాహనాల పార్కింగ్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపాలని కేపీహెచ్‌బీ ఐదోఫేజ్ హెచ్ఐజీ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు శనివారం కార్పొరేటర్ ఐదోఫేజ్‌లో పర్యటించారు. ఎన్ఎస్ఎల్ మాల్ ముందు బ్లాక్ చేసిన రోడ్డును ఓపెన్ చేయిస్తే రాకపోకలకు సమస్యలు లేకుండా ఉంటాయన్నారు. అలాగే యోగా సెంటర్ ఎదురుగా ఉన్న యూ టర్న్ మూసేసి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎదురుగా యూ టర్న్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనివల్ల వాహనదారుల సమయంతోపాటు రాకపోకలకు మరింత సులభతరం అవుతుందని కార్పొరేటర్‌కు సూచించారు. బ్లాక్ చేసిన రోడ్డును ఓపెన్‌చేస్తే నేరుగా నెక్సస్ మాల్ చౌరస్తాకు వెళ్లవచ్చని, దీనివల్ల కాలనీ అంతర్గత రోడ్లపై వాహనాలు రాకపోకలు జరగవని, ప్రమాదాలు, ఇళ్ల నుంచి ప్రజలు బయటకు రాలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ సందర్భంగా మందడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్ఎస్ఎల్ మాల్ ఎదురుగా రోడ్డు బ్లాక్ చేయడం, అక్కడే గతంలో ఏర్పాటు చేసిన సిగ్నల్స్ గురించి సంబంధిత అధికారులతో మాట్లాడుతానన్నారు. స్థానిక ప్రజలు రాకపోకలతోపాటు ఆయా మార్గాల్లో నిత్యం ప్రయాణించేవాహనదారులకు తలెత్తుతున్న అంశాలను పరిగణలోకి తీసుకొని, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులతో మరోసారి చర్చించి క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులను ఆదేశిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐజీ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ముక్కంటి, సీహెచ్ అనంతరెడ్డి, విజయ భాస్కర్, వీవీ రావు, మేజర్ రావు తదితరులు పాల్గొన్నారు.

రాంగ్‌సైడ్ డ్రైవింగ్.. 60మందిపై కేసు



రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసిన వారికి కౌన్సెలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డె, ఏసీపీ కట్టా హరిప్రసాద్

బంజారాహిల్స్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తున్న 60 మందిపై ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేశారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు పెరుగుతుండడంతో పశ్చిమ మండలం ట్రాఫిక్ పోలీసులు సంజీవరెడ్డినగర్, బంజారాహిల్స్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్ పోలీసుస్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తున్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వద్ద పశ్చిమ మండలం ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, ఏసీపీ కట్టా హరిప్రసాద్ డ్రైవ్‌లో పాల్గొని కౌన్సెలింగ్ ఇచ్చారు. రాంగ్‌సైడ్‌లో వాహనాలు నడపడం వల్ల ఇతరులకు కూడా ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని డీసీపీ వారికి వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇక మీదట వారానికోసారి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్టు చెప్పారు. నిబంధనలు పాటించని వాహనదారులకు కౌన్సెలింగ్ ఇవ్వడంతోపాటు కేసులు పెట్టి చలానా వేస్తున్నట్టు తెలిపారు. మరోసారి పట్టుబడితే కోర్టులో హాజరుపరుస్తామని హెచ్చరించారు.



గచ్చిబౌలి జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్ జంక్షన్‌లో ఏర్పాటు చేసిన కళాఖండాలను ప్రారంభిస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, జడ్పీ ఉపేందర్‌రెడ్డి (ఫైల్)



గచ్చిబౌలి స్టేడియం వద్ద ఆకట్టుకునేలా ఏర్పాటు చేసిన స్పోర్ట్స్‌కు సంబంధించిన బొమ్మలు

ఐటీ కారిడార్‌లో ఆకట్టుకుంటున్న కళాఖండాలు

రాయదుర్గం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం ఐటీ కారిడార్‌లోని పలు కూడళ్లను జీహెచ్ఎంసీ వివిధ కళారూపాలతో తీర్చిదిద్దింది. వీటిని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జడ్పీ ఉపేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. గచ్చిబౌలి స్టేడియం జంక్షన్, కాజాగూడ జంక్షన్, బయోడైవర్సిటీ జంక్షన్‌తో పాటు పలు కూడళ్లలో పచ్చదనంతో ప్రజలను ఆకట్టుకునేలా వివిధ కళారూపాలు, జంతువుల బొమ్మలతో అందంగా తీర్చిదిద్దారు. ఇక్కడ కాసేపు సేదతీరేందుకు బెంచీలను సైతం ఏర్పాటు చేశారు. రాత్రి సమయంలో రంగురంగు విద్యుత్ దీపాల వెలుగుల్లో ఈ కళాఖండాలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఉదయం, సాయంత్రం వాహనదారులు, స్థానికులు ఈ కూడళ్ల వద్దకు చేరుకుని సేద తీరుతున్నారు.






గచ్చిబౌలి ఇంజనీరింగ్ స్టాఫ్ కళాశాల రోడ్డులో రాళ్లపై వివిధ రకాల జంతువుల చిత్రాలు

ఎమ్మెల్యేను కలిసిన సంక్షేమ సంఘం ప్రతినిధులు



ఎమ్మెల్యేకు స్టేషనరీని అందజేస్తున్న వి.రామారావు నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు

అల్లాపూర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వి.రామారావునగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఎమ్మెల్యేకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన సంక్షేమ సంఘం ప్రతినిధులు.. కానుకగా పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వి.రామారావునగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజుచారి, మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుత బీసీ సెల్ అధ్యక్షుడు నాగుల సత్యం, సంజీవ, ప్రధానకార్యదర్శి యశ్వంత్ పాల్గొన్నారు.

బోరబండ ఎంఎంటీఎస్‌లో రైళ్ల రాకపోకల సమాచారం



బోరబండ స్టేషన్‌లో రైలు దిగి వెళ్తున్న ప్రయాణికులు(ఫైల్)

అల్లాపూర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): బోరబండఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైద్రాబాద్, ఫలక్‌నుమా(వయా సికింద్రాబాద్) వైపునకు సమయ సూచికలు, రైల్వే స్టేషన్‌లో అధికారులు ఇచ్చిన సమాచారం.

- ++ గుర్తు కల్గిన ట్రైను సోమవారం నుంచి శుక్రవారం వరకు అని అర్థం. && గుర్తు కల్గినవి కొత్తగా, అంటే 20-04-2025 నుంచి పునరుద్ధరించినవి.
- %% గుర్తు కలిగిన రైలు ఘట్‌కేసర్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ మీదుగా వెళ్తుంది.
- cc గుర్తు కలిగిన రైలు మేడ్చల్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ మీదుగా వెళ్తుంది.
- అనివార్య కారణాలతో ట్రైన్ రద్దు అవటం, సమయ సూచికలో మార్పుల కోసం స్టేషన్ అధికారులను సంప్రదించగలరు.

లింగంపల్లి వైపునకు :

ఉదయం 05:57, 06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 08:49%% 09:02, 09:22cc, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12

మధ్యాహ్నం 12:01&&, **సాయంత్రం** 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 19:22, 19:15++, **రాత్రి** 20:11, 20:22, 20:42++, 21:02, 21:07, 21:41&&, 21:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++

అర్ధరాత్రి 00:17

ఫలక్‌నుమా వైపునకు (వయా బేగంపేట, సికింద్రాబాద్, కాచిగూడ, మలకపేట):

ఉదయం 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&

సాయంత్రం 16:31++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 19:36

రాత్రి 20:11&&, 20:16++, 21:41, 21:51, 22:29, 22:36(సికింద్రాబాద్ వరకు)&&, 23:05++, 23:40

హైద్రాబాద్‌కు: (వయా బేగంపేట, ఖైరతాబాద్, లక్డీ-కా-పుల్)

ఉదయం 07:20, 08:15, 10:05

సాయంత్రం 16:20++&&, 17:30, 19:10

రాత్రి 20:13, 29:25

- మేడ్చల్‌కు (వయా బేగంపేట, సంజీవయ్య పార్కు, జేమ్స్ స్ట్రీట్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, సఫిల్‌గుడ, రామకృష్ణాపురం, అమ్ముగుడ, అల్వాల్, బోలారం, గుండ్ల పోచంపల్లి, గౌడవల్లి,)

ఉదయం 10:26 **సాయంత్రం** 18:46

ఘట్‌కేసర్‌కు (వయా ఫిరోజ్‌గుడ, సుచిత్ర, నేరేడ్‌మెట్, చర్లపల్లి)

సాయంత్రం 17:36

జలమండలి అవుట్ సోర్సింగ్ జీతాలు ఎప్పుడు వస్తయో ?

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): తాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ కోసం పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు జీతాల కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఇతర శాఖల్లో పనిచేసే వారికి దసరా పండగకు ముందు రోజే జీతాలు పడగా.. హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీలోని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు బ్యాంకు ఖాతాల్లో జమచేయలేదు. కూకట్‌పల్లి జలమండలి కార్యాలయం పరిధిలో 12 సెక్షన్ల పరిధిలో సుమారు 150 మంది ఏజెన్సీ ద్వారా పనిచేస్తున్నారు. కానీ పండగకు జీతాలు పడతాయన్న ఆశతో ఖర్చులు పెట్టేశామని కూకట్‌పల్లిలో పనిచేస్తున్న పలువురు కార్మికులు చర్చించుకుంటున్నారు. చేసిన అప్పులను తీర్చేందుకు జీతాలు ఎప్పుడు వేస్తారా అని నాలుగు రోజులుగా వేయి కళ్లతో ఎదురుచూస్తున్నాం. మేము ఎప్పటికైనా పర్మినెంట్ ఉద్యోగులం కాకపోతామా అని ఆశతో పనిచేస్తున్నామన్నారు. రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వేడుకుంటున్నారు. "ఓ జలమండలి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఊరుపిలుస్తోంది" దీపావళి పండుగ వస్తుంది రా.. రా.. అని పిలుస్తున్నా బతుకు భారం అయిందని దీపావళికి రానంటావా? అంటూ కార్మికుల గ్రూపుల్లో చర్చ జరుగుతోంది. ఒకరు ఇద్దరు సైడ్ ఇన్కమ్ అంటూ అందులో పనిచేసే వారందర్నీ చిన్నచూపు చూడటం సరికాదంటున్నారు. కార్మికుల కష్టాలను గుర్తించి బోర్డు ఉన్నతాధికారులు చొరవ తీసుకొని జీతాలు వేయడంతోపాటు పనిచేసే వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని వేడుకుంటున్నారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొన్న భక్తులు

చందానగర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): చందానగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు చేశారు. స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, హోమం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. హఫీజ్‌పేట్ డివిజన్ హుడా కాలనీలో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామికి పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్‌కుమార్, సభ్యులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్

పైపులైన్ మరమ్మతు పనుల పరిశీలన

హైదర్‌నగర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ గోవింద్ హోటల్ చౌరస్తా వద్ద అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైపులైను పగిలిపోయింది. పునరుద్ధరణ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పరిశీలించారు. సమస్య పునరావృతం కాకుండా పనులు జాగ్రత్తగా చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చాలా ఏళ్ల క్రితం వేసిన పైపులైను కావడం వల్లే పగిలిపోయిందని, సకాలంలో స్పందించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా మరమ్మతులు చేశామన్నారు. సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జలమండలి, జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ విభాగం అధికారులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గాంధీకి స్వీటు తినిపిస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

ఎమ్మెల్యే గాంధీకి దసరా శుభాకాంక్షలు

గచ్చిబౌలి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ శనివారం పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

హైదర్‌నగర్ నాయకులు..

హైదర్‌నగర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): దసరా పండుగను పురస్కరించుకుని ఎమ్మెల్యే గాంధీని పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వివేకానందనగర్ డివిజన్ నాయకుడు సంజీవరెడ్డి, నాయినేని చంద్రకాంత్‌రావుతో పాటు పలువురు ఉన్నారు.

మియాపూర్ నాయకులు..

మియాపూర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి, మారబోయిన రాజు యాదవ్, అక్తర్, ప్రసాద్, వెంకటేష్, నరేందర్ బల్లా తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.



పార్టీలో చేరిన వారితో రవియాదవ్

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

గచ్చిబౌలి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మసీద్‌బండ బీఆర్ఎస్ కార్యాలయంలో నెహ్రూనగర్‌కు చెందిన పలువురు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ సీనియర్ నాయకుడు రవియాదవ్ బీఆర్ఎస్ కండువాలు కప్పి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని, గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. అమలుసాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు. ప్రజల సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు తాము పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రాములు, శ్రీకాంత్‌యాదవ్, గడ్డం శ్రీనివాస్, వాకిటి శంకర్, నర్సింహగౌడ్, సఫియాబేగం, పార్వతి, జనాబాయి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొన్న భక్తులు

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

చందానగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): చందానగర్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు చేశారు. స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, హోమం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. హఫీజ్‌పేట్ డివిజన్ హుడా కాలనీలో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామికి పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఛైర్మన్ కొండ విజయ్‌కుమార్, సభ్యులు పాల్గొన్నారు.



దుర్గామాత ఊరేగింపులో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

ఘనంగా దుర్గమ్మ విగ్రహాల నిమజ్జనం

గచ్చిబౌలి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ తారానగర్, కొండాపూర్‌తో పాటు వివిధ కాలనీల్లో దుర్గామాత ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం భక్తులు అమ్మవారి విగ్రహాలను భక్తిశ్రద్ధలతో కొలనులో నిమజ్జనం చేశారు.



మియాపూర్ దీప్తిశ్రీనగర్ ఎంఏ నగర్ మలుపు వద్ద తవ్వి వదిలేసిన రోడ్డు



మూతపడిన రహదారి



దీప్తిశ్రీనగర్ రోడ్డులో కొనసాగుతున్న వరదనీటి కాల్వ పనులు

కొనసాగుతున్న అభివృద్ధి పనులు

డ్రైనేజీ, పైప్‌లైన్ పనుల కోసం రోడ్డును తవ్వేసిన అధికారులు

- నెలలు గడిచినా పూర్తికాని పనులు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మియాపూర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్‌లో నెలల తరబడి కొనసాగుతున్న డ్రైనేజీ, పైప్‌లైన్ పనులతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మియాపూర్ దీప్తిశ్రీనగర్ ఎంఏనగర్ మలుపుల వద్ద రోడ్డును ఇష్టారాజ్యంగా తవ్వి వదిలేయడంతో అటువైపు వెళ్లేందుకు వాహనదారులు భయపడిపోతున్నారు. రోడ్డు మూసివేయడంతో కిలోమీటర్ల మేర చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా గుంతలు తవ్విన రోడ్లు ప్రమాదకరంగా మారాయి. వర్షపునీరు గుంతల్లో నిలవడంతో అభివృద్ధి పనులు నెలల తరబడి కొనసాగుతున్నాయి. రాత్రి వేళల్లో ఈ రోడ్డులో వెళ్లేందుకు స్థానికులు జంకుతున్నారు. తవ్విన మట్టిని రోడ్డుపైనే వేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది.

అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు..

పైప్‌లైన్, డ్రైనేజీ పనుల్లో జాప్యం వెనుక అధికారుల నిర్లక్ష్యం ఉందని స్థానికులు విమర్శిస్తున్నారు. పనుల్లో జాప్యం కారణంగా పది కాలనీలకు చెందిన ప్రజలు ప్రధాన రహదారిని చేరుకోవడానికి 3 కిలోమీటర్ల మేర చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. మరోవైపు పనులు జరుగుతున్న ప్రదేశంలో రోడ్డును మూసినట్టు ఎటువంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో చాలా మంది రోడ్డు వరకు వెళ్లి వెనక్కు రావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

జలమండలి అవుట్ సోర్సింగ్ సిబ్బందికి జీతాలెప్పుడిస్తారో?

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): తాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ కోసం పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు జీతాల కోసం ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఇతర శాఖల్లో పనిచేసే వారికి దసరా పండగకు ముందు రోజే జీతాలు పడగా.. హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీలోని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు బ్యాంకు ఖాతాల్లో జమచేయలేదు. కూకట్‌పల్లి జలమండలి కార్యాలయం పరిధిలో 12 సెక్షన్ల పరిధిలో సుమారు 150 మంది ఏజెన్సీ ద్వారా పనిచేస్తున్నారు. కానీ పండగకు జీతాలు పడతాయన్న ఆశతో ఖర్చులు పెట్టేశామని కూకట్‌పల్లిలో పనిచేస్తున్న పలువురు కార్మికులు చర్చించుకుంటున్నారు. చేసిన అప్పులను తీర్చేందుకు జీతాలు ఎప్పుడు వేస్తారా అని నాలుగు రోజులుగా వేయి కళ్లతో ఎదురుచూస్తున్నాం. మేము ఎప్పటికైనా పర్మినెంట్ ఉద్యోగులం కాకపోతామా అని ఆశతో పనిచేస్తున్నామన్నారు. రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వేడుకుంటున్నారు. "ఓ జలమండలి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఊరుపిలుస్తోంది" దీపావళి పండుగ వస్తుంది రా.. రా.. అని పిలుస్తున్నా బతుకు భారం అయిందని దీపావళికి రానంటావా? అంటూ కార్మికుల గ్రూపుల్లో చర్చ జరుగుతోంది. ఒకరు ఇద్దరు సైడ్ ఇన్కమ్ అంటూ అందులో పనిచేసే వారందర్నీ చిన్నచూపు చూడటం సరికాదంటున్నారు. కార్మికుల కష్టాలను గుర్తించి బోర్డు ఉన్నతాధికారులు చొరవ తీసుకొని జీతాలు వేయడంతోపాటు పనిచేసే వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని వేడుకుంటున్నారు.



గచ్చిబౌలి జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్ జంక్షన్‌లో ఏర్పాటు చేసిన కళాఖండాలను ప్రారంభిస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, జడ్సీ ఉపేందర్‌రెడ్డి (ఫైల్)



గచ్చిబౌలి స్టేడియం వద్ద ఆకట్టుకునేలా ఏర్పాటు చేసిన స్పోర్ట్స్‌కు సంబంధించిన బొమ్మలు

ఐటీ కారిడార్‌లో ఆకట్టుకుంటున్న కళాఖండాలు

రాయదుర్గం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం ఐటీ కారిడార్‌లోని పలు కూడళ్లను జీహెచ్ఎంసీ వివిధ కళారూపాలతో తీర్చిదిద్దింది. వీటిని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జడ్సీ ఉపేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. గచ్చిబౌలి స్టేడియం జంక్షన్, కాజాగూడ జంక్షన్, బయోడైవర్సిటీ జంక్షన్‌తో పాటు పలు కూడళ్లలో పచ్చదనంతో ప్రజలను ఆకట్టుకునేలా వివిధ కళారూపాలు, జంతువుల బొమ్మలతో అందంగా తీర్చిదిద్దారు. ఇక్కడ కాసేపు సేదతీరేందుకు బెంచీలను సైతం ఏర్పాటు చేశారు. రాత్రి సమయంలో రంగురంగు విద్యుత్ దీపాల వెలుగుల్లో ఈ కళాఖండాలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఉదయం, సాయంత్రం వాహనదారులు, స్థానికులు ఈ కూడళ్ల వద్దకు చేరుకుని సేద తీరుతున్నారు.



గచ్చిబౌలి ఇంజనీరింగ్ స్టాఫ్ కళాశాల రోడ్డులో రాళ్లపై వివిధ రకాల జంతువుల చిత్రాలు

రాంగ్‌సైడ్ డ్రైవింగ్... 60మందిపై కేసు

బంజారాహిల్స్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తున్న 60 మందిపై ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేశారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు పెరుగుతుండడంతో పశ్చిమ మండలం ట్రాఫిక్ పోలీసులు సంజీవరెడ్డినగర్, బంజారాహిల్స్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్ పోలీసుస్టేషన్‌ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తున్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వద్ద పశ్చిమ మండలం ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, ఏసీపీ కట్టా హరిప్రసాద్ డ్రైవ్‌లో పాల్గొని కౌన్సెలింగ్ ఇచ్చారు. రాంగ్‌సైడ్‌లో వాహనాలు నడుపడం వల్ల ఇతరులకు కూడా ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని డీసీపీ వారికి వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇక మీదట వారానికోసారి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్టు చెప్పారు. నిబంధనలు పాటించని వాహనదారులకు కౌన్సెలింగ్ ఇవ్వడంతోపాటు కేసులు పెట్టి ఛలానా వేస్తున్నట్టు తెలిపారు. మరోసారి పట్టుబడితే కోర్టులో హాజరుపరుస్తామని హెచ్చరించారు.



రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసిన వారికి కౌన్సెలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, ఏసీపీ కట్టా హరిప్రసాద్

ఎన్ఎస్ఎల్ మాల్ ఎదుట రోడ్డును ఓపెన్ చేయించండి

కార్పొరేటర్ మందడికి ఐదోఫేజ్ అసోసియేషన్ విజ్ఞప్తి



కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న ఐదోఫేజ్ అసోసియేషన్ సభ్యులు



ఎన్ఎస్ఎల్ మాల్ ముందు బ్లాక్ చేసినచోట వాహనాల పార్కింగ్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపాలని కేపీహెచ్‌బీ ఐదోఫేజ్ హెచ్ఐజీ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు శనివారం కార్పొరేటర్ ఐదోఫేజ్‌లో పర్యటించారు. ఎన్ఎస్ఎల్ మాల్ ముందు బ్లాక్ చేసిన రోడ్డును ఓపెన్ చేయిస్తే రాకపోకలకు సమస్యలు లేకుండా ఉంటాయన్నారు. అలాగే యోగా సెంటర్ ఎదురుగా ఉన్న యూ టర్న్ మూసేసి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎదురుగా యూ టర్న్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనివల్ల వాహనదారుల సమయంతోపాటు రాకపోకలకు మరింత సులభతరం అవుతుందని కార్పొరేటర్‌కు సూచించారు. బ్లాక్ చేసిన రోడ్డును ఓపెన్‌చేస్తే నేరుగా నెక్సస్ మాల్ చౌరస్తాకు వెళ్లవచ్చని, దీనివల్ల కాలనీ అంతర్గత రోడ్లపై వాహనాలు రాకపోకలు జరగవని, ప్రమాదాలు, ఇళ్ల నుంచి ప్రజలు బయటకు రాలేని పరిస్థితి నెలకొందని న్నారు. ఈ సందర్భంగా మందడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్ఎస్ఎల్ మాల్ ఎదురుగా రోడ్డు బ్లాక్ చేయడం, అక్కడే గతంలో ఏర్పాటు చేసిన సిగ్నల్స్ గురించి సంబంధిత అధికారులతో మాట్లాడుతానన్నారు. స్థానిక ప్రజలు రాకపోకలతోపాటు ఆయా మార్గాల్లో నిత్యం ప్రయాణించే వాహనదారులకు తలెత్తుతున్న అంశాలను పరిగణలోకి తీసుకొని, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులతో మరోసారి చర్చించి క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులను ఆదేశిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐజీ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ముక్కంటి, సీహెచ్ అనంతరెడ్డి, విజయ భాస్కర్, వీవీ రావు, మేజర్ రావు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 23, వంకాయ 45, బెండకాయ 40, పచ్చిమిర్చి 40, బజ్జి మిర్చి 55, కాకరకాయ 32, బీరకాయ 45, క్యాబేజీ 20, బీన్స్ 75, క్యారెట్ 45, గోబిపువ్వు 25, దొండకాయ 40, చిక్కుడుకాయ 55, గోరుచిక్కుడు 45, బీట్‌రూట్ 35, క్యాప్సికం 50, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 18, సోరకాయ 25, పొట్లకాయ 20, కంద 50, ఉల్లిపోరక 35, ఉల్లిగడ్డ 22, మామిడికాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడదుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణీ 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 40, ఆ కాకరకాయ 90. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

హౌసింగ్‌బోర్డులో కబ్జాలపై దృష్టి పెట్టండి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డులో కబ్జాలకు గురైన స్థలాలపై దృష్టిపెట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి శనివారం ఎపీఐ కేపీహెచ్‌బీ శాఖ ఇన్‌చార్జి యు.శివప్రసాద్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. పేదలకు సొంత ఇంటి కోసం గతంలో రూ.500కు ఎకరం కొంటే నేడు దాన్ని మీరు గజం రూ.2లక్షల చొప్పున అమ్ముకుంటున్నారు. హౌసింగ్‌బోర్డు వీసీతో స్థానిక రాజకీయ నాయకులు కమ్మక్కై నోటిఫికేషన్‌లో ఉన్న వాటిని తొలగించి, వాటాలు పంచుకుంటున్నారని ఆరోపించారు. ఆక్రమణలు, కబ్జాల్లో ఉన్న స్థలాలను హౌసింగ్‌బోర్డు స్వాధీనం చేసుకోవాలని మంత్రికి సూచించారు.

హరీశ్‌రావుని కలిసిన ఎమ్మెల్యే మాధవరం



మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావును కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శనివారం మాజీమ మంత్రి నివాసంలో కలిశారు. విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని దానికి తగ్గటుగా కార్యకర్తలను సిద్ధంచేయాలని, కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించినట్లు తెలిపారు.

- కూకట్‌పల్లి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి)

ముగిసిన దేవీనవరాత్రి ఉత్సవాలు



కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్‌లో నిమజ్జనం చేస్తున్న అమ్మవారి విగ్రహం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): దేవీనవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా నిర్వహించారు. కేపీహెచ్‌బీ, బాలాజీనగర్, ఆంజనేయనగర్, సేవాలాల్‌నగర్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలను పూజలు నిర్వహించి, ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. మూడురోజులుగా కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్(రంగధాముని చెరువు)లో సుమారు 200 విగ్రహాల వరకు నిమజ్జనం అయినట్లు అక్కడి సిబ్బంది తెలిపారు.



వైన్ షాపు ఎదుట ఆందోళన చేస్తున్న స్థానికులు

ఇళ్ల మధ్య వైన్‌షాపు ఉండొద్దు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): నివాస గృహ సముదాయాల మధ్యలో వైన్‌షాపు కేటాయించవద్దంటూ స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. ఈమేరకు కేపీహెచ్‌బీమూడోఫేజ్‌లోని సాయిబాలాజీ వైన్స్ ముందు శనివారం నిరసన తెలిపారు. కొన్నేళ్లుగా ఇక్కడ వైన్స్ వద్దని చెబుతున్నా ఈ ఒక్కసారి అంటూ కాలంవెళ్లదీస్తూ నివాసితులను ఇబ్బందులకు గురిచేస్తుండడం సర్వసాధారణమైందని ఆవేదనవ్యక్తం చేశారు. త్వరలో లాటరీద్వారా వైన్స్ దక్కించుకున్న వారు ఇక్కడ ఏర్పాటు చేస్తామంటే ఊరుకోబోమని హెచ్చరించారు.

రాందేవ్‌రావు హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): నేషన్స్ బెనిఫిట్స్ సీఎస్ఆర్ కింద రాందేవ్‌రావు హాస్పిటల్‌తో కలిసి ఈనెల 11న మెనోపాజ్‌పై ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మహిళలకు ఉచిత రక్త, రేడియాలజీ పరీక్షలతో పాటు వైద్యుల సూచనలు, సలహాలు ఇస్తారని హాస్పిటల్ సీఈవో డా.యోబు తెలిపారు. మరిన్ని వివరాలకు 7207687070లో సంప్రదించాలని సూచించారు.



నిమజ్జనం కోసం అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

ఘనంగా దుర్గాదేవి నిమజ్జనం

కుత్బుల్లాపూర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): దేవీశరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా శనివారం కుత్బుల్లాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో అమ్మవారి నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సూర్యానగర్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాన్ని తీన్మార్ డప్పు చప్పుళ్ల మధ్య చెరువుకు తరలించి నిమజ్జనం చేశారు. చెరుకుపల్లి కాలనీలోని పోచమ్మ ఆలయంలో అమ్మవారు ధరించిన చీరలను వేలం వేశారు. వాజ్‌పాయినగర్‌లో దుర్గాదేవి మండపం వద్ద వడిబియ్యంతో అన్నదానం చేశారు.



అక్షయ త్రివేణికి జ్ఞాపిక, బహుమతి అందజేస్తున్న కల్వ సుజాతా గుప్తా తదితరులు

విద్యార్థినికి నగదు పురస్కారం అందజేత

కుత్బుల్లాపూర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఎల్బీ స్టేడియంలో ఇటీవల జరిగిన ట్యాలెంట్ టెస్ట్‌లో చింతల్‌లోని త్రివేణి స్కూల్ విద్యార్థిని అక్షయ త్రివేణి సత్తా చాటింది. చదువుతో పాటు క్రీడల్లో రాణించినందుకు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ ట్యాలెంట్ టెస్ట్ నిర్వాహకులు శనివారం ఆమెను ఘనంగా సత్కరించారు. తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాతా గుప్తా చేతుల మీదుగా జ్ఞాపికతో పాటు రూ.5 వేల నగదు బహుమతిని అందజేసినట్టు ప్రిన్సిపల్ శివకీర్తన తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ క్యాంపస్ ఇన్‌చార్జి క్రాంతి, సీఆర్‌ఓ వెంకట్రావు, సీఎస్‌ఓ సుబ్బారావు పాల్గొన్నారు.



పండుగ శుభాకాంక్షలు

దుండిగల్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : విజయ దశమి సందర్భంగా ఐటీ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబును కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొంగునూరి కిషోర్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు దుండిగల్ మున్సిపాలిటీ ఓబీసీ అధ్యక్షుడు కుమార్ యాదవ్, దూలపల్లి సింగిల్ విండో చైర్మన్ నరేందర్ రాజు, మహేందర్ రెడ్డి మంత్రికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.



దసరా సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, డివిజన్ నాయకులు.



ఆలయానికి మెట్ల మార్గం నిర్మిస్తాం

● కూన శ్రీనివాస్‌గౌడ్ హామీ

షాపూర్‌నగర్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్‌లోని కేకేఎం ట్రస్ట్ చైర్మన్, నల్లగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అడ్వైజర్ కూన శ్రీనివాస్‌గౌడ్‌ను ఆలయ కమిటీ సభ్యులు శనివారం దసరా శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు స్వామి దేవస్థానానికి భక్తుల కోసం మెట్ల మార్గం నిర్మిస్తామని శ్రీనివాస్‌గౌడ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ అమురు ఇంద్రసేనాగుప్తా, ఆర్. యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఎన్. శ్రీరాములు, ఉపాధ్యక్షుడు ఈ. సురేష్, కోశాధికారి ఎం. నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

చెరువును తలపిస్తున్న రోడ్లు!



బాచుపల్లి గ్రామంలో ఓ వీధిలో చేరిన వర్షపు నీరు



వర్షపు నీటితో మునిగిన ఇందిరా నగర్ రోడ్డు

● వర్షం, డ్రైనేజీ నీటితో నిండిన బైరన్ చెరువు

● తూము మూసుకుపోయి కిందికి వెళ్లని నీరు

● ఫలితంగా ముంపునకు గురవుతున్న ఇందిరానగర్ రోడ్డు, బాచుపల్లి గ్రామ వీధులు

నిజాంపేట, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కురిసిన భారీ వర్షాలతో బాచుపల్లిలోని బైరన్ చెరువులోకి వర్షం నీరు భారీగా చేరింది. దీంతో ఇదే చెరువు పక్క నుంచి ఇందిరానగర్‌కు వెళ్లే రోడ్డుతో పాటు బాచుపల్లి గ్రామంలోని వీధులన్నీ వరద నీటితో మునిగి పోయాయి. ఫలితంగా ఆ వీధుల్లోని ఇళ్ల వారు రోడ్డుపై కాలు పెట్టలేని పరిస్థితి నెలకొంది. భారీ వర్షాల నేపథ్యంలో వీధుల్లో చేరిన నీరు ఎటూ పంపించ లేని పరిస్థితి ఏర్పడింది.

వాస్తవంగా బైరన్ చెరువు అలుగు పారే పరిస్థితి లేదు. కట్ట కింద ఏర్పడ్డ పలు కాలనీల ప్రజలు, స్థానిక రైతులు చెరువు తూమును కూడా పూర్తిగా మూసేశారు. దీంతో చెరువులోకి చేరిన నీరు ఏటూ పోలేని పరిస్థితి ఉంది.

● ఇందిరానగర్ ప్రాంతంలో చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ల్లో గత 20, 25 ఏళ్ల క్రితం సుమారు 40 గిరిజన కూలీ కుటుంబాలు గుడిసెలు వేసుకొని నివాసముంటున్నాయి. బైరన్ చెరువులోకి భారీగా నీరు చేరడంతో వారి గుడిసెల్లోకి కూడా నీరు చేరి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధికారులు వారికి ప్రభుత్వ పాఠశాల, కమ్యూనిటీ హాల్‌లో తాత్కాలిక వసతి కల్పించారు.

● ఈ సమస్య ఇలా ఉంటే చెరువు అలుగు నీరు ఎటూ పోలేని పరిస్థితుల్లో ఒక వైపు ఇందిరానగర్ రోడ్డు నిండి పోతుండగా, మరో వైపు గ్రామంలోని నీరంతా వీధుల్లోకి చేరుతోంది. ఈ పరిస్థితుల్లో ఇంటి నుంచి బయటకు, బయట నుంచి ఇళ్లల్లోకి రాలేదని పరిస్థితి ఉంది. చెరువు కింది భాగంలో ఉన్న నిర్మాణాలు కారణంగా నీరు బయటకు వెళ్లడం లేదు.

● ముఖ్యంగా చెరువు పైన వాసవీ ఏపీఆర్, రెజినియా, ప్రణీత్ వంటి కాలనీల నుంచి డ్రైనేజీ పైప్ లైన్ పగిలి డ్రైనేజీ నీరంతా బైరన్ చెరువులోకి చేరుతోంది. ఇటు అలుగు నీరు బయటకు పారకపోవడం, తూము నుంచి నీరు బయటకు వెళ్లకపోవడం వంటి కారణాల వల్ల గత 10 రోజుల నుంచి సమస్య మరింత జఠిలంగా మారింది. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఈ సమస్యను పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

పది రోజులుగా రాకపోకలు బంద్



ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు బాచుపల్లి బైరన్ చెరువులోకి భారీగా వర్షం నీరు చేరి నిండు కుండలా మారింది. ఈ చెరువు నీటికి తోడు పైన ఉన్న వాసవి, ఏపీఆర్, రెజీనియా, ప్రణీత్, ఎస్వీఎస్ వంటి కాలనీ నుంచి వస్తున్న డ్రైనేజీ పైప్‌లైన్ పగిలి మురుగునీరు చెరువులో కలుస్తోంది. బైరన్ చెరువు పూర్తిగా వర్షం నీరు., డ్రైనేజీ నీటితో నిండిపోతున్నది. దీంతో బాచుపల్లితో పాటు ఇందిరానగర్‌కు వెళ్లే రోడ్డు పూర్తిగా జలమయమవుతోంది. ఈ సమస్యతో పది రోజుల నుంచి రాకపోకలు నిలిచి పోయాయి. అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నా.

- దూసకంటి వెంకటేష్, బాచుపల్లి

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

● యూఎస్‌ఎఫ్ఐ డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రకాంత్

షాపూర్‌నగర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం షాపూర్‌నగర్‌లో జరిగిన సమావేశంలో కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ మాట్లాడుతూ, ఉపకార వేతనాలు ప్రభుత్వ భిక్ష కాదని, విద్యార్థుల హక్కు అని అన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ. 8,700 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

గత బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం పూర్తిగా నిర్వీర్యం కాగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా మొండిచేయి చూపించిందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఖుషి, గణేశ్, సాయి స్వప్న తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్‌గాంధీనగర్‌లో ఉన్న ఆంధ్రజ్యోతి ప్రింటింగ్‌ప్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కనకదుర్గాదేవి అమ్మవారిని కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం రాంప్రసాద్, జీఎం విజయ్‌రావు, డీజీఎం చినబాబు, ఆర్ఎం అనిల్‌కుమార్, సీనియర్ మేనేజర్ రాజేష్, ప్రింటింగ్ ప్రెస్ సిబ్బంది మహేష్, రాజు, సింహాచలం, సిద్ధార్థ, కిషోర్ పాల్గొన్నారు.

- బాలానగర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి)



నిజాంపేట కార్పొరేషన్‌లోని పలు డివిజన్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, పలు కాలనీల సంక్షేమ సంఘ నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. శాలువాలతో సత్కరించి, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

- (నిజాంపేట- ఆంధ్రజ్యోతి)

జగద్గిరిగుట్టలో రెచ్చిపోతున్న ఆకతాయిలు

● దేవేందర్‌నగర్‌లో అర్ధరాత్రి దంపతులపై దాడి

● కేసు నమోదు చేసిన పోలీసులు

జీడిమెట్ల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆకతాయిలు రెచ్చిపోతున్నారు. పోలీసుల అలసత్వాన్ని ఆసరా చేసుకుని విచ్చలవిడిగా దాడులకు పాల్పడుతున్నారు. అంతేకాకుండా ఎవరికైనా చెబితే అంతు చూస్తామని బాధితులను బెదిరిస్తున్నారు. దీంతో బాధితులు తమపై జరిగిన దాడి గురించి నోరు విప్పేందుకు జంకుతున్నారు. అర్ధరాత్రి వరకు తప్పతాగి రోడ్లపై బలాదూర్‌గా తిరు గుతున్న జులాయిలు.. భార్యాభర్తలపై కూడా దాడులకు దిగుతున్నారు. ఇదేమని ప్రశ్నించిన స్థానికులపై దాడులు చేస్తున్నారు. ఇలాంటి వారిని స్టేషన్‌కు తీసుకొస్తున్న పోలీసులు మధ్యవర్తుల ద్వారా సెటిల్‌మెంట్లు చేస్తూ వదిలేయడంతోనే ఇలాంటి ఆవారాగాళ్లు మరింత చెలరేగిపోతున్నారు.

● తాజాగా గాజులరామారం ప్రాంతంలోని దేవేందర్‌నగర్‌లో నివాసముంటున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన షబ్బీర్ అలీ దంపతులు గురువారం అర్ధరాత్రి బైక్‌పై ఇంటికి బయలు దేరారు. మార్గం మధ్య దేవేందర్‌నగర్‌లో నడిరోడ్డుపై తప్పతాగి ఉన్న అజీజ్‌గ్యాంగ్ సభ్యులు షబ్బీర్ అలీ దంపతులను అడ్డగించి, దుర్భాషలాడుతూ భార్య ఎదుటనే షబ్బీర్ అలీపై దాడిచేసి విచక్షణా రహితంగా కొట్టారు. తన భర్తను కొట్టవద్దని అడ్డుకున్న భార్య ఫాతిమాను కూడా గాయపర్చారు. జరిగిన ఘటన అంతా సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. బాధితులు స్థానికుల సాయంతో జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, నిందితులను పట్టుకోవడంలో పోలీసులు నిర్లక్ష్యం చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు.



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే వివేకానంద్

ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్లో ఇస్మాయిలి సివిక్ ఆధ్వర్యంలో ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీలు, బస్తీల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలకు పేదలు వచ్చి పరీక్షలు చేయించుకొని, అవసరమైన మందులు తీసుకెళ్లాలని సూచించారు. దాదాపు నాలుగు వంద మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ సన్నా శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవిత , నాయకులు ప్రభాకర్ రెడ్డి, జల్దా కుమార్, సంగీతారెడ్డి, వేణుయాదవ్, డాక్టర్లు పాల్గొన్నారు.

జీతాలు ఎప్పుడొస్తాయో?

● జలమండలి అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఎదురు చూపులు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): తాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ కోసం పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు జీతాల కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఇతర శాఖల్లో పనిచేసే వారికి దసరా పండగకు ముందు రోజే జీతాలు పడగా.. హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీలోని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు బ్యాంకు ఖాతాల్లో జమచేయలేదు.

కూకట్‌పల్లి జలమండలి కార్యాలయం పరిధిలో 12 సెక్షన్ల పరిధిలో సుమారు 150 మంది ఏజెన్సీ ద్వారా పనిచేస్తున్నారు. కానీ పండగకు జీతాలు పడతాయన్న ఆశతో ఖర్చులు పెట్టేశామని కూకట్‌పల్లిలో పనిచేస్తున్న పలువురు కార్మికులు చర్చించుకుంటున్నారు. చేసిన అప్పులను తీర్చేందుకు జీతాలు ఎప్పుడు వేస్తారా అని నాలుగు రోజులుగా వేయి కళ్లతో ఎదురు చూస్తున్నాం. మేము ఎప్పటికైనా పర్మినెంట్ ఉద్యోగులం కాకపోతామా అని ఆశతో పనిచేస్తున్నామన్నారు.

రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వేడుకుంటున్నారు. "ఓ జలమండలి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఊరుపిలుస్తోంది" దీపావళి పండుగ వస్తుంది రా.. రా.. అని పిలుస్తున్నా బతుకు భారం అయిందని దీపావళికి రానంటావా? అంటూ కార్మికుల గ్రూపుల్లో చర్చ జరుగుతోంది. ఒకరు ఇద్దరు సైడ్ ఇన్కమ్ అంటూ అందులో పనిచేసే వారందర్నీ చిన్నచూపు చూడటం సరి కాదంటున్నారు. కార్మికుల కష్టాలను గుర్తించి బోర్డు ఉన్నతాధికారులు చొరవ తీసుకొని జీతాలు వేయడంతోపాటు పనిచేసే వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని వేడుకుంటున్నారు.

పచ్చని చెట్టుపై గొడ్డలి వేటు

● షట్టర్‌కు అడ్డుగా ఉందని నరికివేత



కొట్టి పడేసిన చెట్టు | మొదలకు నిప్పు పెడుతున్న కూలీలు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): 'మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి', 'ఇంటికో చెట్టు.. వీధికో వేప' అంటూ అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వమైనా మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించడం మనందరికీ తెలిసిన విషయమే. అయితే, ప్రభుత్వ ఆశయాలకు వ్యతిరేకంగా కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఇళ్లకు, వ్యాపారాలకు అడ్డు వస్తున్నాయని మొక్కలను నిర్దాక్షిణ్యంగా తొలగించడం పరిపాటిగా మారింది. తాజాగా, సంజీవయ్యనగర్‌లో ఓ స్థల యజమాని ఇంటితో పాటు షట్టర్‌ను నిర్మించుకున్నాడు. షట్టర్ ముందు పదేళ్ల వయసు గల భారీ చెట్టు ఉండటంతో వ్యాపారులు ఆ షట్టర్లను అద్దెకు తీసుకొనేందుకు వెనుకడుగు వేస్తున్నారు. దీంతో షట్టర్ యజమాని ఆ చెట్టును శనివారం ఇద్దరు కూలీలను పెట్టి కొట్టించి శాడు. ప్రభుత్వం ఓ పక్క పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తుంటే.. తన స్వార్థం కోసం ఓ వ్యక్తి భారీ చెట్టును నేలమట్టం చేయడంపై పర్యావరణ ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను వారు కోరారు.

విద్యుత్ తీగలను సరిచేసిన అధికారులు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): 'విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయిన గృహోపకరణాలు' శీర్షికన శనివారం ఆంధ్ర జ్యోతి ప్రచురించిన వార్తా కథనానికి విద్యుత్ అధికారులు స్పం దించారు. జీడిమెట్ల డివిజన్‌లోని విద్యుత్ వైర్లు ఒకదానికి ఒకటి తగిలి విద్యుదాఘాతం ఏర్పడుతోంది. అధికారులు ఆ ప్రాంతంలోని విద్యుత్ వైర్లను సరి చేయడంతో పాటు విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించారు.

ఎక్కడ చూసినా చెత్త కుప్పలే!

● చింతల్‌లో అధ్వానంగా పారిశుధ్య వ్యవస్థ

● రోడ్ల పక్కన పేరుకుపోతున్న చెత్త

● తరలింపులో పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యం

● దుర్వాసన, దోమల బెడదతో స్థానికుల అవస్థలు



చింతల్ హెచ్ఎంటీ ఖాళీ స్థలంలో డంపింగ్ చేసిన చెత్త



భగత్‌సింగ్‌నగర్ శ్మశాన వాటిక ప్రహరీ పక్కన పేరుకుపోయిన చెత్త

కుత్బుల్లాపూర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): చింతల్ డివిజన్ పరిధిలో పారిశుధ్య వ్యవస్థ అధ్వానంగా తయారైంది. బస్తీలు, కాలనీల్లో ఏ రోడ్డు పక్కన చూసినా చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి. ప్రధానంగా చింతల్ రెసిడెంట్స్ పరిసర ప్రాంతాల నుంచి చెత్తను సేకరించాల్సిన స్వచ్ఛ ఆటోల నిర్వాహకులు సరిగా రాకపోవడంతో స్థానికులు కొందరు తడి, పొడి చెత్తను తీసుకువచ్చి భగత్‌సింగ్‌నగర్ వెళ్లే రోడ్డులో హెచ్ఎంటీ ఖాళీ స్థలం పక్కన పడేస్తున్నారు. అదే విధంగా భగత్‌సింగ్‌నగర్ శ్మశాన వాటిక ప్రహరీ పక్కన కూడా డంపింగ్ చేస్తున్నారు. రోజుల తరబడి చెత్తను అక్కడి నుంచి తరలించకపోవడంతో మురిగిపోయి భరింపలేని దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. చెత్త వల్ల దోమలు పెరిగిపోయి కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయని, అనారోగ్యం పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య సిబ్బంది పనితీరు సరిగా లేదని, చెత్తను ఎప్పటికప్పుడు తరలించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.